
www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 ఆగస్టు 2023

5

తూర్పుగోదావరి



కడియపులంక కాలువలో 'కర్నూలు బంతి'..



కాలువలో పారబోస్తున్న బంతి పూలు

ప్రజాశక్తి . కడియం ...

నిలకడ లేని పూల ధరలతో కర్నూలు రైతులు లబోదిబోమంటున్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా బుధ, గురువారాల్లో పూల ధరలకు రెక్కలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే శుక్రవారం మార్కెట్లో పూలను కొనేవారు లేక కాలువలోను, చెత్తకుప్పల్లోనూ పార బోశారు. కర్నూలు , చిత్తూరు తదితర జిల్లాల నుంచి కడియపులంక తీసుకువచ్చి, బేరాలు లేక పారబోయాల్సిన దయనీయ పరిస్థితి రైతులకు ఎదురైంది. చాలా నష్టం కలిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యలతో మిడ్ డే మీల్స్ కార్మికులు సతమతం

- పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగని బడ్జెట్
- ఆందోళనలో మధ్యాహ్న భోజన కార్మికులు



పాఠశాల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెట్టి ఆకలితీర్చే మధ్యాహ్న భోజన కార్మికులు అర్ధాకలితో కాలం వెళ్లదీస్తున్నారు. పాఠశాలల సెలవులు మినహా నెలంతా వండి పెట్టినా వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 3000 మించి ఇవ్వడం లేదు. మధ్యాహ్న భోజన కార్మికులు పనికి భద్రత కల్పించడంతోపాటు మెస్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలని, గౌరవ వేతనాన్ని కనీసం రూ.5 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో జిల్లావ్యాప్తంగా సుమారు 350 మంది మధ్యాహ్న భోజన కార్మికులు వండి వడ్డిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి వండి పెట్టడానికి అవసరమైన నూనె, పోపు గింజలు, పప్పు, ఉప్పు, చింతపండు, కూరగాయలు, వంట చెరుకు తదితర సామగ్రి కోసం రూ.4.97 పైసలు, హైస్కూల్ విద్యార్థులకు రూ.7.45 పైసలు ప్రభుత్వం చెల్లిస్తోంది. కనీసం ప్రాథమిక పాఠశాలలో రూ.10, హైస్కూల్ విద్యార్థులకు రూ.20 చెల్లించాలని కార్మికులు కోరుతున్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు 100 గ్రాములు, హైస్కూల్ విద్యార్థులకు 150 గ్రాముల చొప్పున బియ్యం సరఫరా చేస్తారు. వారంలో సోమ, బుధ, శుక్రవారాల్లో మూడు రోజులపాటు కోడిగుడ్డు కూడా ఉడికించి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా ఒక్కో విద్యార్థి కోసం ఇచ్చే డబ్బు మాత్రం పెంచడం లేదు.

ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ఎంసి కమిటీలు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగనన్న గోరుముద్ద పేరుతో మెనూ మార్పులు చేసింది. ఆ మార్పులు తగినట్లుగా బిల్లులు పెంచలేదు. మరోవైపు ఎస్ఎంసి కమిటీలను నియమించింది. ఈ కంపెనీ లో రాజకీయ జోక్యం పెరగడంతో మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ తొలగింపులు, పని ప్రదేశాల్లో ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణంగా మారాయి. నాణ్యత తగ్గినా, కూరలు, పప్పులు సరిపోయినంత ఇవ్వకున్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రాథమిక స్థాయి పిల్లలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం వంద గ్రాముల బియ్యం ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల పిల్లలు అల్పాహారం తీసుకునే అలవాటు లేకపోవడం అందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో మధ్యాహ్న భోజనంపైనే ఆధారపడుతున్నారు. అలాంటి విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న వంద, 150 గ్రాముల బియ్యం సరిపోకపోవడం, అదనంగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు అక్కడే భోజనం చేయడం ఫలితంగా కొన్నిచోట్ల భోజనం సరిపోవడం లేదు. ప్రభుత్వమే విద్యార్థులకు అవసరమైన బియ్యం సరఫరా చేస్తున్నా హమాలీ ఛార్జీలు మధ్యాహ్న భోజన కార్మికులే భరించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

రాగిజావ కు ప్రత్యేక కేటాయింపులేవీ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ పంపిణీ చేయాలని ఆదేశించిన విషయం విధితమే . అయితే వీటి కోసం ప్రత్యేకంగా చెల్లింపులు ప్రకటించలేదు, వంట పాత్రలు సైతం అందించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు మెస్ బిల్లులు వేతనాలు ఇప్పటికీ పెండింగ్లో ఉంటున్నాయి. మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేయాలని, మెస్ చార్జీలు కాకుండా వంట సరుకులు కూడా సరఫరా చేయాలని కొన్నేళ్లుగా కోరుతున్నా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదు. కట్టెల పొయ్యిపైనే వంట చేయడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల్లో చాలామంది అస్తమా, ఎలర్జీలాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీపై సరఫరా చేయాలని గత కొన్ని ఏళ్లుగా కోరుతున్న సానుకూలంగా స్పందించడం లేదు. మూడు, నాలుగు నెలలకు ఒకసారి బిల్లులు రాని పరిస్థితుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు ఇంటి నుంచి పెట్టుబడి పెట్టి వండి వడ్డించాల్సి వస్తున్నది. గౌరవ వేతనం మండల విద్యాధికారి ఖాతాలో జమవుతాయి. మండల విద్యాధికారి జిల్లా అధికారులకు బిల్లును పంపగా అక్కడ నుంచి రాష్ట్ర ఫైనాన్స్ విభాగానికి వెళ్తాయి. నిధుల లభ్యతనుబట్టి ఫైనాన్స్ క్లియరెన్స్ అందితే వీరికి మూడు, నాలుగు నెలలకొకసారి డబ్బు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ వేతనాన్ని పెంచడంతో పాటుగా సరుకుల చార్జీలు పెంచాలని కోరుతున్నారు.

నెలకు రూ.12వేల వేతనం ఇవ్వాలి

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.12వేలు ఇవ్వాలి. 20ఏళ్లగా పాఠశాలల విద్యార్థులకు ఈ పథకం ద్వారా మధ్యాహ్న భోజన కార్మికులు భోజనం వండి పెడుతున్నారు. ప్రభుత్వం చెల్లించే ధరలకు మార్కెట్లో సరుకులు రావడం లేదు. నిత్యావసర సరుకులు, గ్యాస్ ప్రభుత్వం పంపిణీ చేయాలి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ 10, హై స్కూల్ విద్యార్థులకు రూ 20 చొప్పున చెల్లించాలి.

-సిహెచ్.బేబి, మిడ్‌డే మీల్స్‌కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అరుణ్ తదితరులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిపిఎం సమరభేరి

పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి మోగిస్తోంది. అధిక ధరలు తగ్గించాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని, పెంచిన విద్యుత్‌ఛార్జీల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు సమరభేరిలో భాగంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తెలిపారు. శుక్రవారం శ్యామల సెంటర్ వద్ద నున్న సిపిఎం కార్యాలయంలో సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమరభేరి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. సమరభేరిలో భాగంగా కరపత్రాల ద్వారా ప్రచారం జరిపి ప్రజల నుంచి సంతకాలను సేకరిస్తామన్నారు. సెప్టెంబరు 1న సచివాలయాల్లో అర్జీలు అందజేస్తామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 4న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేవరకు ప్రజా సమస్యలపై పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు బి.రాజులోవ, నాయకులు ఎస్ఎస్.మూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



గడప..గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి-చాగల్లు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం, ప్రకతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 126వ రోజు పర్యటనను చాగల్లు మండలం చాగల్లులో శుక్రవారం నిర్వహించారు. ముందుగా చాగల్లు మెయిన్ రోడ్డు లో కనకదుర్గమ్మ వారి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందలాది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమాన్ని లెక్కలతో సహా కుటుంబ సభ్యులకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని మంత్రి తానేటి వనిత ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-పెరవలి

మండలం కానూరు 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు సబ్ స్టేషన్, కానూరు, ఉసులుమర్రు ఫీడర్ల మరమ్మతులు, ట్రీకటింగ్ కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకు సరఫరా నిలివేస్తారని నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. వీరభద్రరావు, ఎఇ డేవిడ్ నిశ్చల్ శుక్రవారం తెలిపారు. నడుపల్లి, కానూరు, కానూరుఅగ్రహారం ఉసులుమర్రు పరిసర గ్రామ ప్రాంతములకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని అన్నారు.

అమ్మవార్లకు కరెన్సీ నోట్ల అలంకరణ

ప్రజాశక్తి-యంత్రాంగం

శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పలుచోట్ల అమ్మవార్ల విగ్రహాలను కరెన్సీ నోట్ల అలంకరించారు.

కడియం: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కడియపులంక పుంతలో ముసలమ్మ వారి ఆలయాన్ని రూ.31.25 లక్షల నోట్లతో అలంకరించారు. యాత్రి కులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శిం చుకున్నారు. **ఉండ్రాజవరం:** మండలంలోని పాలంగి కనక దుర్గ అమ్మవారిని సుమారు రూ.12లక్షలు రూపాయలు కరెన్సీ తో ధన లక్ష్మి అమ్మవారుగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, గ్రామసర్పంచ్ బొక్కా శ్రీనివాస్, ఎఎంసి వైస్ చైర్మన్ వెలిచేటి జానకిరామయ్య,

కార్టూ'నిజం'



ఈ మధ్యన అసలు వర్షాలకంటే... ఈ వర్షాలు ఎక్కువైపోయాయిరా!

30న ముఖ్యమంత్రి జగన్ పర్యటన

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

సిఎం జగన్ ఆగస్టు 30న నిడదవోలు పట్టణంలో నిర్వహించే 'వైఎస్ఆర్ కాపు నేస్తం' రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సిఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై జెసి ఎన్.తేజ్ భరత్, అదనపు ఎస్పి వెంకటేశ్వరరావు, డిఆర్ఒ జి. నరసింహు లతో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ ఈనెల 30 సిఎం పర్యటన సందర్భంగా వివిధ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తమకు కేటాయించిన విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధజంచి రోడ్ షో లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అల్పాహారం, తాగునీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులకు ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటనకు సంబందించి గత అనుభవం ఉందని ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక మేరకు విజయవంతం చేయాలన్నారు. ఈ పర్యటనలో హెలీప్యాడ్ నుంచి సభా వేధిక వరకు రోడ్ షో లోను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారని అందుకు తగిన జాగ్రత్తలు అవసరం అన్నారు జిల్లా అదనపు ఎస్పి జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్న దష్ట్యా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు అనుగుణంగా రోప్ పార్టీ, సెక్యూరిటీ పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రోడ్ షో మేరకు బ్యారికేడ్లు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ కోసం ఆయా మార్గాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్‌డిఒలు ఎస్. మల్లిబాబు, ఎ. చైత్రవర్షిణి, సిపిఒ ఎ.ముఖ లింగం, ఎస్ఇపిఆర్ ఎబివి.ప్రసాద్, పీడీ డ్వామా పి. జగదాంబ ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ఉద్యోగుల 'స్పందన'కు 11అర్జీలు



సిఎం పర్యటనపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జెసి

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉద్యగుల ప్రత్యేక స్పందనలో జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్ భరత్, డిఆర్ఒ నరసింహులతో కలసి ఉద్యోగుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. జాయింట్ కలెక్టరు తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటిని పూర్తి స్థాయిలో పరిష్కారం చేసేందుకు ప్రతి మూడో శుక్రవారం జిల్లా స్థాయిలో ఉద్యోగుల గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ రోజు వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి 11 అర్జీలను స్వీకరించామని అన్నారు. సంక్షేమ పాలనలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కలుగ చెయ్యడం ఈ ప్రత్యేక స్పందన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సర్వీస్ మేటర్, పదోన్నతులు, ఇతర సమస్యలను తెలుసుకుని ఆ మేరకు వాటి పరిష్కారం కోసం కషి చేస్తామన్నారు. వాటిలో ప్రభుత్వం ద్వారా పరిష్కారం కావలసిన వాటిని ఆయాశాఖాధిపతులకు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహం, రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, ఎ.చైత్రవర్షిణి, సిపివో ఎ.ముఖ లింగం, ఎస్ఇపిఆర్ ఎబివి.ప్రసాద్, పీడీ డ్వామా పి. జగదాంబ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యఆరోగ్య సిబ్బంది

కొత్తపల్లి పిహెచ్‌సిలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి పిహెచ్‌సి నందు వైద్య సిబ్బందిచే శుక్రవారం ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్ఎహెచ్ఇఒ వైయెస్.రాయుడు పాల్గొని ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరినీ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండేలా ప్రోత్సహిస్థానని ఇతరుల పట్ల స్నేహాభావాన్ని పెంపొందించి యోగా సాధనంగా ఆరోగ్యాన్ని కాపాడుకొంటానని ప్రత్షిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెరీకృప, ఎంఎల్‌హెచ్ పి.శ్రావ్య హెచ్‌వి.అరుణోనమ్మ, హెల్త్ అసిస్టెంట్లు మట్ట శ్రీను, పవన్‌లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

సూర్యారావుపాలెంలో ఇటీవల అనారోగ్యంతోబత్తుల పల్లయ్య మృతి చెందాడు. మృతుని భార్య వెంకటలక్ష్మికి శు క్రవారం గ్రామ సర్పంచ్ మెండే లలిత కుమారి వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మృతు ల కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా ద్వారా నగదు అందజేస్తారన్నారు. దీనిలో భాగంగా మృతుని అంత్యక్రియలకు సంబం ధించి తక్షణ సహాయంగా రూ.పదివేలు అందజేస నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నందిన శ్రీనివాసరావు, పెదపోలు వెంకటేశ్వరరావు, దుద్దుపూడి కాశీ విశ్వనాథం, వెల్ఫేర్‌అసిస్టెంట్ ఎన్.రఘురాం పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్త ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-దేవరపల్లి

చదువు నిమిత్తం పేద విద్యార్థినికి పారిశ్రామిక వేత ఆర్థికసాయం అందించారని మండల మానవతా సేవా సంస్థ ఛైర్మెన్ బలుసు సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. దేవరపల్లి గ్రామానికి చెందిన మర్రి కోట సత్యవతి బిఎస్‌సి నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతోంది. విద్యార్థినికి చదువు నిమిత్తం తణుకు పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్ర రావు రూ.20వేలు చెక్కు ద్వారా ఆర్థిక సహాయం అందించినారని సత్యనారాయణ తెలియజేసారు. ఇందుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ మానవత కన్వీనర్ డాక్టర్ కోడూరి రాధా పుష్పావతికి దేవరపల్లి మండల మానవత యూనిట్ తరుపున అభినందనలు తెలియజేసారు.


వైసిపి జిల్లా అధ్యక్షునిగా మరోసారి ఎంఎల్ఎ జక్కంపూడి

ప్రజాశక్తి-సీతానగరం

తూర్పు గోదావరి జిల్లా వైసిపి అధ్యక్షునిగా రెండోవ సారి రాజానగరం నియోజకవర్గం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కమిటీ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన మాట్లాడుతూ 55 మందితో జిల్లా కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

కాకినాడ జిల్లా వైసిపి కమిటీ ఉపాధ్యక్షునిగా శివరామకృష్ణ

ప్రజాశక్తి-గోకవరం



కర్రి వెంకట శివరామకృష్ణ

వైసిపికి సేవలు అందిస్తున్న కర్రి వెంకట శివరామకృష్ణను కాకినాడ జిల్లా వైసిపి కమిటీ ఉపాధ్యక్షునిగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎవరికైనా గుర్తింపు ఉంటుందని తెలిపారు. శివరామకృష్ణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించిన సిఎం జగన్‌కు, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు శివరామకృష్ణకు మండల వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.

జిల్లా వైసిపి జనరల్ సెక్రటరీగా తాడాల

ప్రజాశక్తి-కడియం

కడియం మండల జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తిని జిల్లా వైసిపి జనరల్ సెక్రటరీగా నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాజమహేంద్రవరం రూరల్ వైసిపి కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తాడాల నియామకాన్ని శుక్రవారం ప్రకటించారు.

మంత్రి వనితను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

వైసిపి తూర్పు గోదావరి జిల్లా కమిటీలో నూతనంగా పదవులు పొందిన పలువురు నాయకులు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



లజపతిరాయ్ ను అభినందిస్తున్న సేవాసమితి సభ్యులు

ఆదర్శప్రాయుడు ఎంఇఒ లజపతిరాయ్

ప్రజాశక్తి-కడియం

పుష్కరకాలంగా కడియం మండల విద్యా శాఖాధికారిగా ఉంటూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మండలాన్ని అగ్రస్థానంలో నిల్పిన లజపతిరాయ్ అందరికీ ఆదర్శనీయులని చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి కళాసేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. లజపతిరాయ్ స్వాతంత్ర్య పురస్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం కడియం మండల విద్యావనరుల కేంద్రంలో కళాసేవా సమితి ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. విద్యాశాఖ ఉన్నతాధికారైన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సైతం లజపతిరాయ్ ని అభినందించడం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు ఆకుల వీర్రాజు, ఉంగరాల వీరభద్రరావు, అన్యం దొరబాబు తదితరులు మాట్లాడుతూ మండలంలో పాఠశాలల అభివృద్ధికి లజపతిరాయ్ కృషి అమోఘం అన్నారు. చెళ్లపిళ్ల కమిటీ చిక్కాల ఈశ్వ రరావు, బోణం సత్యనారాయణ, బొర్రా రామకృష్ణ, తమ్మిశెట్టి ప్రసాద్ తది తరులుప్రసంగించారు. అనంతరం ఎంఇఒ లజపతిరాయ్‌ని సత్కరించారు.

'యువగళాని'కి తరలిన నాయకులు

ప్రజాశక్తి-చాగల్లు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు ఏలూరు జిల్లాలో స్వాగతం పలికేందుకు చాగల్లు మండల టిడిపి నాయకులు శుక్రవారం తరలి వెళ్ళారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నరని మాజీ ఎఎంసి ఛైర్మన్ ఆళ్ళ హరిబాబు అన్నారు. పాదయాత్రకు సంఘీభావంగా చాగల్లు మండలం నుంచి పార్టీ శ్రేణులు తరలి వెళ్ళి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో స్వాగతం పలకనున్నట్లు టిడిపి యువనాయకుడు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్లూరి శ్రీనివాస్, దొంగ రామకష్ణ, డాక్టర్ అన్వర్ బాషా, ఆనంద్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ కోతలపై 'జనసేన' నిరసన

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

మండలంలోని పంగిడి గ్రామంలో విద్యుత్ కోతలపై స్థానిక కొవ్వూరు లోగల సహాయ ఇంజినీర్ కార్యాలయం వద్ద పంగిడి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి.పి పికె.రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ జిఒ ప్రకారం సబ్ స్టేషన్ ఉన్న గ్రామంలో నిరంతరం 24గంటలు విద్యుత్ సరఫరా ఉండాలని అన్నారు. పంగిడి పంచాయతీ పరిధిలో గల హేమ్లెట్ విలేజ్ లో సబ్ స్టేషన్ ఉన్నకారణంగా అక్కడ 24గంటలు విద్యుత్ సరఫరా ఉంటుందని, పంగిడిలో సబ్ స్టేషన్ ఉన్నా కరెంట్ కోతలు కొనసాగుతున్నాయని అన్నారు. పంగిడి గ్రామంలో లోడ్ రిలీఫ్ పేరిట నిరంతరం అప్రకిటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. మండలంలో సబ్ స్టేషన్ ఉన్న గ్రామాలలో, పట్టణాల్లోనూ ఇండస్ట్రీయల్ ప్రాంతాలలోనూ విద్యుత్ సరఫరా ఎటువంటి ఆటంకాలు ఉండడం లేదని, లోడు రిలీఫ్ పేరిట విద్యుత్ వినియోగ దారుల మధ్య వ్యత్యాసం లేకున్నా చూడాలని విద్యుత్ అధికారుల కోరారు. అధికారుల సూచనలు మేరకు విద్యుత్ సరఫరాలో కోతలు విధించే సమయాలను ప్రకటించాలని రంగారావు అన్నారు. పంగిడి గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం కాలం పూర్తియినా గ్రామంలో వినియోగిస్తున్న విద్యుత్ కు సరిపడా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయకపోవడం వలన కూడా అనేక సమస్యలు ఎదురౌతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26,27 తేదీల్లో జాతీయ కన్వెన్షన్

ప్రజాశక్తి-నిడదవోలు

'జాతీయ దళిత ఎజెండా'పై హైదరాబాద్‌లో ఆగస్ట్ 26, 27తేదీల్లో జరుగుతున్న జాతీయ కన్వెన్షన్‌కు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు హాజరౌతున్నట్లు కెవిపిఎస్ నిడదవోలు పట్టణ కార్యదర్శి డొంకా రమేష్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ జాతీయ కన్వెన్షన్‌కు దేశ వ్యాప్తంగా 110 సంఘాల నుంచి ప్రతినిధులు పాల్గొని దళితుల సమస్యలపై "దళిత డిక్లరేషన్"కు ఆమోదం తెలిపి దేశ వ్యాప్తంగా కార్యచరణకు దిగుతారన్నారు. జువ్వల రాంబాబు ఈ జాతీయ కన్వెన్షన్ కు హాజరుకావటం పట్ల దళితులు అభ్యుదయ వాదులు హర్షం వ్యక్తం చేశారు. దళితులకు అండగా మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామ శివారులో శుక్రవారం పేకాట శిబిరంపై ఎస్ఐ బి.వై.కిరణ్ కుమార్ దాడి చేశారు. పేకాడుతున్న ముగ్గురిని అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.వెయ్యి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

బైండోవర్ ఉల్లంఘించడంతో రూ.80 వేల జరిమానా

ప్రజాశక్తి-గోపాలపురం

నాటు సారా తయారుచేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని దేవరపల్లి ఎస్ఐ డి.సుధ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రేగులగుంట గ్రామానికి చెందిన ఇజ్జ నాగ వెంకట సతీష్‌ను గతంలో నాటు సారా కేసులో గోపాలపురం తహశీల్దార్ వద్ద 110 సిఆర్‌పిసి ప్రకారం బైండోవర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి తరువాత కూడా నేరం చేయగా అతడిని తహశీల్దారు వద్ద ప్రవేశపెట్టగా రూ.80 వేల జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. జరిమానా సొత్తును గవర్నమెంట్ వారికి చలానా రూపంలో జమ చేసినట్లు చెప్పారు.



అరటి తోటను పరిశీలిస్తున్న సర్పంచ్, సొసైటీ అధ్యక్షుడు

కుటుంబ కలహాలతో అరటి తోట నరికివేత

ప్రజాశక్తి-పెరవలి

మండలం ఖండవల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లంకమాలపల్లి గోదావరి లంకలో గురువారం మధ్యాహ్నం అరటి గెలలు వేసి ఒక నెలలో కోతకు సిద్ధంగా ఉన్న అరటి తోట కుటుంబ కలహాలు కారణంగా నరికి వేశారు. అరటి తోటను శుక్రవారం సర్పంచ్ పులిదిండి నాగరాజు సొసైటీ అధ్యక్షులు కుసుమే సూరిబాబు సందర్శించారు. ఈ పంట భూమి చిన్నం సుబ్బలక్ష్మికి చెందినది. వీరి కుటుంబ తగాదాల కారణంగా పంట చేతికొచ్చిన అరటి తోట నరికి వేయడంతో ప్రస్తుతం కౌలు చేస్తున్న రైతులు పాలపర్తి సూరయ్య పాలపర్తి శ్రీను రోడ్డున పడ్డారు. సంవత్సర కాలంగా భారీగా రూ.6 లక్షల మేర పెట్టుబడి పెట్టామని వారు వాపోయారు. నాలుగు సంవత్సరాలుగా కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నామన్నారు.జ ప్రస్తుతం శ్రావణమాసం మార్కెట్లో అరటిగెల ధర ఒక గెల రూ.300 నుంచి రూ.500 ధర పలుకుతుందన్నారు. ఒక నెలలో పంట చేతికి వచ్చే సమయానికి కుటుంబ తగాదాల కారణంగా తోటను నరికి వేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కుటుంబ సభ్యులతో కష్టపడి సంవత్సరం పొడవునా పెట్టుబడి పెట్టి పంట కోతకు వచ్చే సమయానికి దౌర్జన్యంగా మధ్యాహ్నం సమయంలో వచ్చి తోట నరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తగు న్యాయం జరిపించాలని అధికారులు, నాయకులను వారు కోరారు.



సన్మానిస్తున్న సతీష్ రెడ్డి తదితరులు

ఆదిత్యకు నాక్ ఎ ప్లస్‌ప్లస్ గుర్తింపు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ఇటీవల వచ్చిన నాక్ ఎ ప్లస్ ప్లస్ గుర్తింపుతో మరింత బాధ్యత పెరిగిందని విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి అన్నారు. కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 15వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విసి జివిఆర్.ప్రసాదరాజు, ఎపి సాంకేతిక ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డిని దుశ్శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు అధిపతులు అధ్యాపకులు వైస్ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలిపారు.

ఉత్తమ సేవలపై డాక్టర్ శిరీషకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శిరీష ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన సందర్భంగా విశ్వజన కళామండలి, దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆమెను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు మాట్లాడుతూ అంబేద్కర్ అన్న విధంగా చదువు వల్లే ప్రతి మనిషికీ ఈ దేశంలో గుర్తింపు వస్తుందని, ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ శిరీషకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు వాకపల్లి చిరంజీవి, పెయ్యల రమేష్, మాల మహానాడు అధ్యక్షులు రేవు శ్రీను, దాడి షణ్ముఖ రాజు, చెల్లి ఏసుదాసు, సుందరపల్లి సత్యనారాయణ, జక్కల చిన్నారి, రోళ్ల వెంకయ్యానాయుడు పాల్గొన్నారు.

మందుబాబుల ఆగడాలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక కలువపువ్వు సెంటర్లోని వేగుళ్ళ వీర్రాజు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మందుబాబుల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. రాత్రీ పగలు తేడా లేకుండా మెట్లమీద కూర్చుని వీరంగం వేస్తున్నారు. దీంతో వ్యాపారస్తులు, ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాలు అంతంతమాత్రంగా ఉన్న నేపథ్యంలో వీరి ఆగడాలతో ఖాతాదారులు దుకాణాలకు రాకపోవడంతో వ్యాపారాలు సాగక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు వాపోతున్నారు. అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పలువురు వపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పోలీసులు స్పందించి వారికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

అక్రమాలకు, మాదక ద్రవ్యాలకు అడ్డాగా మార్చారు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కాకినాడ నగరం ఎంతో ప్రశాంతతకు మారుపేరుగా ఉండేదని దాన్ని ఇప్పుడు వైసిపి ప్రభుత్వ హయాంలో అక్రమాలకు, మాదకద్రవ్యాలకు అడ్డాగా మార్చారని టిడిపి నగర నాయకులు ఆరోపించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో టిడిపి కాకినాడ నగర టిడిపి అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, బంగారు సత్యనారాయణ శుక్రవారం విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో కాకినాడను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం నగరంలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. నాలుగేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అవగాహన లేమివల్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోగా అక్రమాలు, అరాచకాలు, అన్యాయాలు వంటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంఎల్ఎ ద్వారంపూడిని నగర ప్రజలు ఓడించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. కాకినాడ నగరంలో అవినీతి పెచ్చు మీరిందని, వైసిపి నాయకుడు సుంకర విద్యాసాగర్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని తన కంట్రోల్లో పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. జగన్నాథపురం బ్రిడ్జి, కొండయ్యపాలెం వంతెనలను టిడిపి హయాంలో చాలా వరకు పూర్తి చేశామని, ఈ నాలుగేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పూర్తి చేయలేదన్నారు. నగరంలో వైసిపికి చెందిన రౌడీలు టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తూ వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ప్రస్తుతం కాకినాడలో అవినీతి, అరాచకం, మాదకద్రవ్యాలు రాజ్యం ఏలుతోందన్నారు.

చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు


ప్రజాశక్తి - పెద్దాపురం

మాతృభాషా దినోత్సవం సందర్భంగా పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ అన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ అధ్యక్షతన శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాతృభాష ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలు సబ్ జూనియర్స్ (4వ తరగతి వరకు), జూనియర్స్ (5, 6, 7 తరగతులు), సీనియర్(8, 9, 10 తరగతులు) విభాగాలుగా నిర్వహిస్తారన్నారు. ఈ పోటీల్లో ఆంగ్ల పదం లేకుండా తెలుగు భాష ఔన్నత్యంపై ఉపన్యాసం పోటీలు, పద్య పఠనం, తెలుగు కవులు, రచయితల వేషధారణ పోటీలు జరుగుతాయన్నారు. 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి యాసలపు సూర్యారావు భవనంలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్, కోశాధికారి కూనిరెడ్డి రవికుమార్, మంజుల, రవి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యదర్శిగా ప్రభాకరరావు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వైసిపి జిల్లా కార్యదర్శిగా సర్పవరం గ్రామం ఉపసర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు పుల్ల ప్రభాకరావు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన గ్రామంలో నలుగురు ఎంపిటిసి సభ్యులను ఏకగ్రీవం చేయడంలో, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, మచ్చలేని నాయకుడుగా మంచి గుర్తింపు ఉండటంతో అధిష్టానం గుర్తించి కార్యదర్శికి ఎంపిక చేసినట్లు సమాచారం. ఏ పార్టీలో ఉన్నా అంకితభావంతో పని చేయడంతో పాటు, ఆపార్టీకి న్యాయం చేయడమే నేడు జిల్లా కార్యదర్శిగా ఎంపికకు తార్కాణం. గ్రామస్థాయిలో మండలంలో తమకు ఉన్న పరిచయాలతో ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంపై జిల్లా కార్యదర్శిగా అర్హులని పలువురు నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. తనను పదవికి ఎంపిక చేసినందుకు పార్టీ అధినేత సిఎం జగన్మోహనరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు పుల్ల చందు, సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, వార్డు సభ్యులు వానపల్లి వీరబాబు, గంటసాల సతీష్, రాయుడు విజయ్‌కుమార్, పుల్ల స్వాములు, పుల్ల చక్రధర్, జోకా సత్తిబాబు, వాసంశెట్టి గోవిందు, కాకి సురేష్, శ్రీ భవనారాయణ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ పుల్ల నారాయణరావు, పుల్ల శ్రీను, పుల్ల ధర్మరాజు, గంటసాల భద్రి తదితరులు ఆయనను అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

మాజీ కేంద్ర మంత్రి పళ్లంరాజుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసీ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన మాజీ కేంద్రమంత్రి ఎంఎం.పళ్లంరాజును కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు దాట్ల వెంకట గాంధీ రాజు సారథ్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపిలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా ఎపిలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తామని తెలిపారు. పిసిసి సభ్యుడు ఆకుల వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మున్సిపల్ వాటర్ వర్క్స్ దగ్గర పనిచేస్తున్న టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు శుక్రవారం ఉదయం స్థానిక గోదావరి నల్ల ఛానల్ వద్ద గోదావరి టెక్నికల్ నాన్ టెక్నికల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం కార్మిక నాయకులు వీ కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు ప్రసంగించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తాటిపాక మధు, అధ్యక్షులుగా వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె. వెంకటేష్, జి.జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బై.నాగబాబు, సహాయ కార్యదర్శిగా రోశయ్య, వి.రాహుల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎఐటియుసి నేత కొండ్రపు రాంబాబు, కోశాధికారిగా ఇ.చంద్రశేఖర్ మరో 9 మంది సభ్యులుగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు

పూర్తి స్థాయిలో ధాన్యం కొనగోళ్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఖరీఫ్ సీజన్ లో పూర్తి స్థాయి కి ధాన్యం కొనుగోల లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంనకు ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ బూరుగుపల్లి సుబ్బారావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ . తేజ్ భరత్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం పూర్తి స్థాయి లో 4,55,846 మెట్రిక్ టన్నుల ధాన్యం పౌర సరఫరాల శాఖ ద్వారా కొనుగోలు కార్యాచరణ సిద్దం చేశామని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కంటే తేజా, జి.జనార్ధన రావు, ఆదర్శ రైతులు ఎం.నరసింహారావు, డి. రామకృష్ణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పౌరసేవల సామర్థ్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

రెవెన్యూ అనుబంధ ప్రభుత్వ కార్యక్రమాలు, పౌర సేవలు అందించే సామర్థ్యం మరింతగా పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులతో రెవెన్యూ, స్వమిత్వ, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, సేవలు - మ్యుటేషన్, ధాన్యం సేకరణ పై డి ఆర్ వో తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తొలగించిన ఓటర్ల జాబితా పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు నియోజకవర్గం రిజిస్ట్రేషన్ అధికారి టిఇఎం.రాజు తెలిపారు.శుక్రవారం గోపాలపురంలో ఓట్ల జాబితాలో పేర్లు తొలగింపు సక్రమంగా ఉందో లేదో తెలుసుకునేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. తొలగించిన ప్రతి ఓటు ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తామని ఓటు తొలగింపునకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు అభ్యంతరం తెలియజేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ కష్ణ, విఆర్ఒలు లక్ష్మి ,శ్రీను, మురళీకష్ణ ఉన్నారు.




పనులను పరిశీలిస్తున్న కమిషనర్

రూ.32 కోట్లతో పాఠశాలల్లో వసతుల కల్పన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రూ.32 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు చెప్పారు. శుక్రవారం ఆయన సాలిపేట, విముక్తి కాలనీ, శంతనపురి కాలనీ ప్రాంతాలలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న వివిధ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాడు- నేడు పథకంతో పాటు స్మార్ట్ సిటీ నిధులను కూడా ఖర్చు చేసి ఆర్వో ప్లాంట్లు, ఫర్నిచర్ సహా సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. నిర్మాణంలో ఉన్న పాఠశాలల అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపట్టిన పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా దృష్టి సారించాలన్నారు.

యానాం వార్తలు



సత్తిబాబును సత్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎపి కాంగ్రెస్ నేతలతో సత్తిబాబు భేటీ

ప్రజాశక్తి - యానాం

కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్రం మంత్రి మల్లిపూడి పల్లంరాజును కాకినాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యానాం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మల్లాడి సత్తిబాబుని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో, పుదుచ్చేరిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఇటీవలే మల్లాడి సత్తిబాబు తన కేడర్‌తో కలిసి పుదుచ్చేరిలో పిసిసి అధ్యక్షుడు వైద్యలింగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ అధ్యక్షుడు దాట్ల గాంధీరాజ్, ఎపి మైనార్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు పద్మజ, యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్దాని దినేష్, సిహెచ్.మణికుమార్, తుళ్లూరు రాజు, మల్లాడి వీరాస్వామి, దున్నా చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - యానాం

యానాంలోని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు సభ్యులు (ఖాతాదారుల)కు మరింత మెరుగైన సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బ్యాంకు ఆవరణలో ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే రెండవ అతిపెద్ద సొసైటీగా ఉందన్నారు. సుమారు రూ.530 కోట్లు లిక్విడ్ ఫండ్స్ ఉండగా, రూ.1900 కోట్లు డిపాజిట్లు ఉన్నట్టు తెలిపారు. తమ బ్యాంకులో ఫిక్షిడ్ డిపాజిట్స్‌పై 9.5 శాతం అత్యధిక వడ్డీ, సేవింగ్స్ ఖాతాల్లో రోజువారీ నిల్వలపై 6.50 శాతం వడ్డీ ఇస్తున్నట్టు తెలిపారు. సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్.రాజు మాట్లాడుతూ తమ సొసైటీ 5 రాష్ట్రాలలో 42 శాఖలతో మల్టీ స్టేట్ సొసైటీగా ఉన్నట్టు తెలిపారు. సొసైటీ పటిష్టంగా ఉందని, మరింతగా బలోపేతం కావడానికి సభ్యులు సహకారం అందించాని కోరారు. డైరెక్టర్ జె.సత్యనారాయణ మాట్లాడుతూ సొసైటీ ఏర్పడి 26 సంవత్సరాలు పూర్తి చేసుకొని 27 వసంతంలో అడుగుపెట్టినట్టు తెలిపారు. ముందుగా సభకు యానాం బ్రాంచి మేనేజర్ కాశి అశోక్ కుమార్ ఆహ్వానం పలికారు. సభలో పారిశ్రామిక వేత్త ఈలప్రోలు విష్ణువర్ధనరావు, విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు, జనమిత్ర ఎడిటర్ పొనుగుమట్ల విష్ణుమూర్తి, న్యాయవాది మాజేటి నటరాజ్ ప్రసంగించారు.

కలకలలాడిన ఆలయాలు

ప్రజాశక్తి - యానాం

శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని రెండో శుక్రవారం సందర్భంగా యానాం లోని వివిధ ఆలయాలకు యాత్రికులు పోటెత్తారు. స్థానిక లక్ష్మీ గణపతి ఆలయం, శివాలయం, లలితాదేవి ఆలయం, గోపాల్ నగర్ శారదాదేవి, రామరాజు గార్డెన్‌లో ఉన్న ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి ఆలయాలు కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో అమ్మవార్లను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు చేసి భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.



దినోత్సవంలో పాల్గొన్న క్రీడాకారులు, సాయి స్పోర్ట్స్ సభ్యులు

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

ప్రజాశక్తి - యానాం

స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అకాడమీ ఆద్వర్యంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 23 నుంచి 25 వరకు వివిధ కార్యక్రమాలను 7 పిక్స్, లెగ్ క్రికెట్, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్ పోటీలను, వెటరన్స్‌కు వాకింగ్ పోటీలు నిర్వహించిన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, భగత్సింగ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ గ్రూపులుగా విడదీసి పోటీలను నిర్వహించగా సుభాష్ చంద్రబోస్ గ్రూపు మేజర్ ధ్యానంద్ ట్రోఫీని కైవసం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎయిర్‌ఫోర్స్ అధికారి నల్లం నాగేశ్వరరావు, సెంటర్ ఇన్‌ఛార్జి జి.లింగేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారి ఇలా.. పిహెచ్‌సికి వెళ్లేదెలా..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్ళడానికి మండలంలోని 18 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో చాలా లోతుగా గోతులు తవ్వి వదిలేసారు. గోతుల్లో వాహనదారులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వేట్లపాలెం పిహెచ్‌సికి వెళ్ళే మండల పరిధిలో ప్రజలు ఈ గోతుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడక తప్పడం లేదు. ముఖ్యంగా వైద్యం కోసం వచ్చే రోగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళ వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ, మండల పరిషత్ అధికారుల దృష్టికి తెచ్చినా సమస్య అలాగే ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. పాడైన రహదారిని తక్షణమే నిర్మించి పిహెచ్‌సికి వచ్చే ఇతర గ్రామాల ప్రజలకు, వేట్లపాలెం గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని వేట్లపాలెం గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై మండల ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎ.ఈ పద్మరూపను వివరణ కోరగా సమస్య తమ దృష్టికి వచ్చిందని, బడ్జెట్ లేకపోయినా ఎంపీ వంగా గీత ఆదేశాలతో రెండు రోజుల్లో కల్వర్టు నిర్మాణం పనులు పూర్తి చేయనున్నట్లు చెప్పారు.



గొయ్యి దాటేందుకు వాహనదారుని అవస్థలు



వేట్లపాలెం పిహెచ్‌సి వద్ద తవ్వి వదిలేసిన గోతులు

కొండెవరం సర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరణ

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

కొండెవరం పంచాయతీ సర్పంచ్ వేమగిరి చెల్లాయమ్మ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఇటీవల అధికారులు ఆమె చెక్ పవర్ రద్దు చేయడాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఆమె చెక్ పవర్‌ను పునరుద్ధరించాలని ఆదేశించింది. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చెల్లాయమ్మ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. తాను అవినీతికి పాల్పడకపోయినా అధికార పార్టీ కావాలనే తనపై అవినీతి ఆరోపణలు చేసి చెక్ పవర్ రద్దు చేయించారన్నారు. తాను హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయం గెలిచిందని ఆమె తెలిపారు. పార్టీలకు అతీతంగా 900 ఓట్ల మెజార్టీతో తనను గెలిపించారని, దళిత సర్పంచ్‌ను కావడంతో కక్ష పూరితంగా తనపై నిందలు మోపుతున్నారన్నారు చేశారు. తాను ఎటువంటి అవినీతికీ పాల్పడలేదని హైకోర్టును ఆశ్రయించినట్టు చెప్పారు. చెక్కు పవర్‌ను వెంటనే పునరుద్ధరించాలని హైకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. గతంలో గ్రామంలో సచివాలయాన్ని హోమ్ మంత్రి ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు తాళాలు వేసే ఉన్నాయన్నారు. అనంతరం కేక్ కట్ చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమగిరి రాంబాబు, గాది రాజబాబు, ఎంపిటిసి, గ్రామస్తులు పాల్గొన్నారు.



కోర్టు ఆదేశాలను చూపుతున్న సర్పంచ్